శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

*శ్రీగణేశ శారదా గురుభ్యో నమః*

దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు, జగద్గురువులు
శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారి మరియు తత్కరకమల సంజాతులు
శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీమహాస్వామి వారి దివ్యానుగ్రహ ఆశీస్సులతో..

**జగద్గురు శ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారి**

సన్యాస స్వీకార స్వర్ణోత్సవ సంవత్సర మహోత్సవము పురస్కరించుకొని

**ప్రణవపీఠాధిపతి, అభినవశుక, త్రిభాషామహాసహస్రావధాని**

**శ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారిచే**


**ది. 21-07-2024 ఆదివారం నుండి**

**ది. 19-08-2024 సోమవారం వరకు (30 రోజులు)**

**ప్రతిరోజు సాయంత్రం గం. 6-30 ల నుండి**

**శ్రీ శృంగేరి శంకరమఠం శ్రీ శారదా పరమేశ్వరి దేవస్థానం,**

**సంపత్‌నగర్ నందు**



# "సంపూర్ణ స్కాందపురాణం"

## పై ప్రవచనం

సందర్భంగా ఇవ్వబడిన

## యజ్ఞప్రసాదము

శ్రీ ప్రణవపీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని, అభినవశుక,
ప్రవచననిధి, **బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు**
అందించిన శ్రీ స్కాంద పురాణ ప్రవచనం నుండి

# సుదర్శన స్తోత్రమ్ (గాలవ ముని కృతం)

**విష్ణుచక్ర నమస్తేస్తు విశ్వరక్షణదీక్షిత ।**
**నారాయణకరాంభోజభూషణాయ నమోస్తుతే ॥**

**యుద్ధేష్వసురసంహారకుశలాయ మహారవ ।**
**సుదర్శన నమస్తుభ్యం భక్తానాం ఆర్తినాశనే ॥**

**రక్షమాం భయసంవిఘ్నం సర్వస్మాదపి కల్మషాత్ ।**
**స్వామిన్ సుదర్శనవిభో ధర్మతీర్థే సదా భవాన్ ॥**

**సన్నిధేహి హితాయత్వం జగతో ముక్తికాంక్షిణః ।**
**గాలవేనైవ ముక్తం తత్ విష్ణుచక్రం మునీశ్వరాః ॥**

**ఫలశ్రుతి:** రామేశ్వరం దగ్గర ధర్మదేవత, ధర్మపుష్కరిణి ప్రతిష్ఠించగా, ఆ తీర్థం దగ్గర గాలవముని శివకేశవులని నిత్యం పూజించాడు. ఒకప్పుడొక భయంకర రాక్షసుడు గాలవుని పట్టుకోబోగా, నారాయణా, పరమాత్మా రక్షించమంటూ ప్రార్థించాడు. అప్పుడు మహావేగంతో స్వామివారి సుదర్శనచక్రం భయంకర అగ్నిజ్వాలలతో అక్కడకు వచ్చి, రాక్షసుని తల తెగనరికింది. అప్పుడు గాలవుడు సుదర్శనచక్రానికి నమస్కరిస్తూ చేసిన స్తోత్రమిది. ఈ పవిత్ర స్తోత్రం వలన భయంకర బాధలు, శత్రుపీడలు తొలగుతాయి. గాలవముని సుదర్శనచక్రాన్ని ధర్మతీర్థం దగ్గరే ఉంటూ భక్తులను కాపాడమని ప్రార్థించాడు. ఇప్పటికీ అదృశ్యరూపంలో అక్కడ సుదర్శనచక్రశక్తి నిక్షిప్తమై ఉన్నది.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు
బలం గురోః ప్రవర్ధతామ్
లోకాః సమస్తాః సుఖినో భవంతు

# శివస్తోత్రం (అశ్వత్థామ కృతం)

**నమస్తే దేవదేవేశ కరుణాకరశంకర ।**
**ఆపదంబుధి మగ్నానాం పోతాయిత పదాంబుజ ॥**

**మహాదేవకృపామూర్తే  ధూర్జటే నీలలోహిత ।**
**ఉమాకాంత విరూపాక్ష చంద్రశేఖర తే నమః ॥**

**మృత్యుంజయ త్రినేత్ర త్వం పాహిమాం కృపయాదృశా ।**
**పార్వతీపతయే తుభ్యం త్రిపురఘ్నాయ శంభవే ॥**

**పినాకపాణయే తుభ్యం త్ర్యంబకాయ నమోనమః**
**అనంతాదిమహానాగహారభూషణభూషిత ॥**

**శూలపాణే నమస్తుభ్యం గంగాధర మృడావ్యయ ।**
**రక్షమాం కృపయాదేవ పాపసంఘాత పంజరాత్ ॥**

**ఇతి స్తుతో మహాదేవో ద్రౌణిం ప్రోవాచ హర్షితః**

ఫలశ్రుతి: తెలియక చేసిన హింసాపాపాలు, హత్యాపాపాలు, పిల్లలను చంపిన పాపాలు, సకలదోషాలు పోగొట్టే అద్భుతస్తోత్రమిది. శ్రీ స్కాందపురాణం, బ్రహ్మఖండం, ధనుష్కోటి మాహాత్మ్యంలో, అశ్వత్థామ ధనుష్కోటిలో స్నానం చేసి, రామేశ్వరుని దర్శించుకుని, శివుడు ప్రత్యక్షమయ్యాక రచించిన స్తోత్రం. ఈ స్తోత్రం చేసిన వేంటనే అశ్వత్థామకు శ్రీ కృష్ణ శాపవిముక్తి జరిగింది.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు
బలం గురోః ప్రవర్ధతామ్
లోకాః సమస్తాః సుఖినో భవంతు

# శ్రీ మహావిష్ణు వేదస్తుతి (గాలవ ముని కృతం)

1. నమో దేవ ఆదిదేవాయ ! శంఖచక్రగదాభృతే !
నమో నిత్యాయ ! శుద్ధాయ ! సచ్చిదానందరూపిణే !

2. నమో భక్తార్తిహంత్రే ! తే, హవ్యకవ్యస్వరూపిణే !
నమస్త్రిమూర్తయే ! తుభ్యం సృష్టిస్థిత్యంతకారిణే !

3. నమః పరేశాయ ! నమో విభూమ్నే ! నమోస్తు లక్ష్మీపతయే ! విధాత్రే !
నమోస్తు సూర్యేందువిలోచనాయ ! నమో విరించాద్యభివందితాయ !

4. యో నామజాత్యాది వికల్పహీనః సమస్తదోషైరపి వర్జితో యః
సమస్త సంసారభయాపహారిణే ! తస్మై నమో దైత్యవినాశనాయ !

5. వేదాంతవేద్యాయ ! రమేశ్వరాయ ! వైకుంఠవాసాయ ! విధాతృపిత్రే !
నమోనమస్సత్యజనార్తిహారిణే ! నారాయణాయామితవిక్రమాయ !
(నారాయణాయ ! అమితవిక్రమాయ !)

6. నమస్తుభ్యం భగవతే వాసుదేవాయ ! శార్ఙ్గిణే !
భూయో భూయో నమస్తుభ్యం శేషపర్యంకశాయినే !

ఫలశ్రుతి: ఇందులో చతుర్వేదములు, ఉపనిషత్తుల యొక్క సారం నిక్షిప్తమై ఉన్నది. అందుకే ఇది వేదస్తుతి. ఇది విన్నా కూడా మనమే స్వయంగా స్తుతించిన, రచించిన ఫలితం పొందుతాము. వీలున్నప్పుడల్లా ఇది విన్నా, ముఖ్యంగా అమావాస్యలలో, సంక్రాంతి పర్వదినాలలో, గ్రహణాలలో, నదీస్నానాలలో ఈ స్తోత్రం వింటే తిరుగులేనటువంటి శక్తి పొందుతాము. శ్రీ మహావిష్ణువు ఈ స్తోత్రం విన్నవారిని రక్షించే బాధ్యత తనదేనని, రక్షణకై తన సుదర్శన చక్రమే పంపుతానని అన్నాడు. ఇది హరిరక్షణ పొందించే అద్భుత స్తోత్రం. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు మనం పొందే కష్టాల నుండి బయటపడవేసే అపూర్వస్తోత్రం.

# పిప్పలాద ప్రోక్త శనిస్తోత్రం

**1. నమస్తే క్రోధసంస్థాయ పింగళాయ నమోస్తుతే ।**
**నమస్తే బభ్రురూపాయ కృష్ణాయ చ నమోస్తుతే ॥**

**2. నమస్తే రౌద్రదేహాయ నమస్తే చాంతకాయ చ ।**
**నమస్తే యమసంజ్ఞాయ నమస్తే సౌరయే విభో ॥**

**3. నమస్తే మందసంజ్ఞాయ శనైశ్చర నమోస్తుతే ।**
**ప్రసాదం కురు దేవేశ, దీనస్య ప్రణతస్య చ ॥**

ఫలశ్రుతి: సూర్యపుత్రుడు శనైశ్చరుడు మహానుభావుడు. ఈయనకి సూర్యుడు, శివుడు, బ్రహ్మ, విష్ణువు ఎన్నో వరాలిచ్చారు.

1) జన్మలగ్నంలో శని ఉన్నవారు లేదా జన్మలగ్నం నుండి రెండవ స్థానములో శని ఉన్నవారు, అష్టమశని (ఎనిమిదో స్థానంలో శని) ఉన్నవారు, అర్ధాష్టమశని, ఏలినాటిశని ఉన్నవారు 40 రోజులు, రెండు పూటలా ఈ స్తోత్రం చేస్తే శనిప్రభావం తగ్గుతుంది. తీవ్రమైన కష్టనష్టాలు రావు. శుభం జరుగుతుంది.

2) సుప్రభాత సమయంలో శుచిగా, పవిత్రంగా శనైశ్చర స్తోత్రము చేయాలి. ఇలా చేస్తే మహాఫలితం వస్తుంది.

3) శనివారం నువ్వులనూనె శరీరమంతా రాసుకుని స్నానం చేస్తే అష్టమశని ప్రభావం శాశ్వతంగా తొలగిపోతుంది.

4) శనివారంనాడు నువ్వులనూనెతో శనైశ్చర విగ్రహాన్ని అభిషేకించి, ఆ తైలం కొంచెం కొద్దిగా తీసుకొని, కన్నులు మూసుకొని మన కనురెప్పలపై లేపనంగా రాసుకుంటే నేత్రసంబంధిత పీడలు తొలగిపోతాయి.

5) నువ్వులు, నువ్వులనూనె దానం పుచ్చుకున్నవారు ఈ శనైశ్చర స్తోత్రము చదివి, గాయత్రీ మంత్రజపం (పది/ నూరు/సహస్ర) చేసుకుంటే, వారికి దానములు పుచ్చుకోవడం వల్ల వచ్చే నష్టములు ఉండవు. వారికి గ్రహదోషాలూ ఉండవు, వారు మహాత్ములు అవుతారు.

6) పర్వకాలాలలో అనగా సంక్రాంతి, చతుర్దశి, అష్టమి అనే ప్రత్యేక కాలాలలో ఈ స్తోత్రం పఠిస్తే కురుక్షేత్రంలో గ్రహణస్నానానంతరం కోటిబారువుల బంగారం దానం చేసినంత ఫలితం కలుగుతుంది. కురుక్షేత్రంలో స్నానం గొప్పది. గ్రహణస్నానం మరింత గొప్పది, గ్రహణస్నానానంతరం సువర్ణదానం చాలా గొప్పది. ప్రభాసక్షేత్రంలో, కురుక్షేత్రంలో దానం చేయలేనివారు ఈ స్తోత్రంతో ఆ ఫలితం పొందవచ్చు.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు
బలం గురోః ప్రవర్ధతామ్
లోకాః సమస్తాః సుఖినో భవంతు

# పాపవినాశక స్తోత్రం, త్రికాలపాపహరణ, త్రికాలదోషహరణ స్తోత్రం

1. విశ్వేశ విశ్వవిలయస్థితి జన్మహేతో
విశ్వైకవంద్య శివ శాశ్వత విశ్వరూప ।
విధ్వస్త కాల విపరీత గుణావభాస
శ్రీమన్మహేశ మయి ధేహి కృపాకటాక్షమ్ ॥

2. శంభో శశాంకకృతశేఖర శాంతమూర్తే
గంగాధరామరవరార్చిత పాదపద్మ ।
నాగేంద్రభూషణ నగేంద్రనికేతనేశ
భక్తార్తిహన్ మయి నిధేహి కృపాకటాక్షమ్ ॥

3. శ్రీ విశ్వనాథ కరుణాకర శూలపాణే
భూతేశ భర్గ భువనత్రయ గీతకీర్తే ।
శ్రీ నీలకంఠ మదనాంతక విశ్వమూర్తే
గౌరీపతే మయి నిధేహి కృపాకటాక్షమ్ ॥

త్రికాలజ్ఞానాన్నిచ్చే త్రిమూర్త్యాత్మక స్వరూపాలు ఈ 3 శ్లోకాలు. శాశ్వతంగా కైలాససుఖాన్ని అందించే అద్భుతశ్లోకాలు. మహాపాపవినాశక స్తోత్రమిది. ఇదివరకు చేసేసిన పాపాలు, ఇప్పుడు చేస్తున్న పాపాలు, చెయ్యబోయే పాపాలు ఇలా మూడింటిని తొలగించే త్రికాల పాపనివారక స్తోత్రం. మహాబలేశ్వరునిగా శివుడు కొలువైన పరమపవిత్ర గోకర్ణక్షేత్రంలో ఒక భక్తురాలు శివుడు ప్రత్యక్షమైనప్పుడు చేసిన దివ్యస్తోత్రమిది.

లక్ష్మీనారాయణుల నిజరూప దర్శనం అవ్వడంతో తాను బంధించినది నారాయణుడనని, పెంచుకుంటున్న కూతురు లక్ష్మీదేవి అని గ్రహించి పుణ్యనిధి అనే రాజు తన అపరాధం తెలుసుకొని పదేపదే క్షమించమని స్తుతించాడు. సేతుమాధవ ప్రశంస 50వ అధ్యాయం 69 నుంచి 74 వ శ్లోకం వరకు.

# లక్ష్మీ స్తోత్రం (సేతుమాధవ ప్రశంస)

**లక్ష్మీం తుష్టావజననీం సర్వేషాం ప్రాణినాం ముదా ।**
**నమో దేవి జగద్ధాత్రి విష్ణువక్షఃస్థలాలయే ॥**

**నమోబ్ధి సంభవే తుభ్యం మహాలక్ష్మి హరిప్రియే ।**
**సిద్ధ్యై, పుష్ట్యై స్వధాయైచ స్వాహాయై సతతం నమః ॥**

**సంధ్యాయై చ ప్రభాయై చ ధాత్ర్యై భూత్యై నమో నమః ।**
**శ్రద్ధాయై చైవ మేధాయై సరస్వత్యై నమోనమః ॥**

**యజ్ఞవిద్యే మహావిద్యే గుహ్య విద్యేతి శోభనే ।**
**ఆత్మవిద్యే చ దేవేశి ముక్తిదే సర్వదేహినామ్ ॥**

**త్రయీరూపే జగన్మాతః జగద్రక్షా విధాయిని ।**
**రక్షమాం త్వం కృపా దృష్ట్యా సృష్టిస్థిత్యంతకారిణి! ॥**
**భూయో భూయో నమస్తుభ్యం బ్రహ్మమాత్రే మహేశ్వరి!**

ఈ స్తోత్రం శ్రద్ధగా వింటే లక్ష్మీకటాక్షం లభించి, భయంకరమైన దారిద్ర్యం తొలగుతుంది.

# ధరణీకృత వరాహ స్తుతి

(భూదేవి చేత రచించబడిన వరాహస్తుతి, ఒక 40 రోజులు పారాయణం చేయడంతో వివాదాల్లో, కోర్టుల్లో ఉన్న భూములు, ఇళ్ళు మనకు తిరిగి లభిస్తాయి, ఋణాల వల్ల నాశనం అయిపోతున్న మన ఆస్తి మనకు తిరిగి వస్తుంది. ఈ స్తోత్రాన్ని పారాయణం చేసుకున్నవారికి భూసంబంధ వివాదాలు పరిష్కారమై, స్వగృహాలు పొందగలుగుతారు, అనేక శుభాలు పొందుతారని వరాహస్వామి వరమిచ్చాడు. ఇది విప్రులు, దేవతల ద్వారా విన్నా, వారికి వినిపించినా వారి ధర్మబద్ధమైన కోరికలన్నీ తీరుతాయి.)

**నమస్తే దేవదేవేశ వరాహవదనాఽచ్యుత ।**
**క్షీరసాగరసంకాశ వజ్రశృంగ మహాభుజ ।1।**

**ఉద్ధృతాస్మి త్వయా దేవ కల్పాదౌ సాగరాంభసః ।**
**సహస్రబాహునా విష్ణో ధారయామి జగత్యహమ్ ।2।**

**అనేకదివ్యాభరణయజ్ఞసూత్రవిరాజిత ।**
**అరుణారుణాంబరధర దివ్యరత్నవిభూషిత ।3।**

**ఉద్యద్భానుప్రతీకాశ పాదపద్మ నమో నమః ।**
**బాలచంద్రాభదంష్ట్రాగ్ర మహాబలపరాక్రమ ।4।**

**దివ్యచందనలిప్తాంగ తప్తకాంచనకుండల ।**
**ఇంద్రనీలమణిద్యుతి హేమాంగదవిభూషిత ।5।**

**వజ్రదంష్ట్రాగ్రనిర్భిన్న హిరణ్యాక్షమహాబల ।**
**పుండరీకాభి రామాక్ష సామస్వనమనోహర ।6।**

**శ్రుతిసీమంతభూషాత్మన్ సర్వాత్మన్ చారువిక్రమ ।**
**చతురాననశంభుభ్యాం వందితాఽఽయతలోచన ।7।**

సర్వావిద్యామయాకార శబ్దాతీత నమో నమః ।
ఆనందవిగ్రహో౽నంత కాలకాల నమోనమః ।8।

ఇతి స్తుత్వా చేలాదేవీ వందే పాదయోర్విభుమ్ ।
వందమానాం సముద్వీక్ష దేవః ఫుల్లవిలోచనః ।9।

శ్రీ స్కాంద పురాణ వేంకటాచల మాహాత్మ్యం నుండి

# ఇంద్రాది సర్వదేవతాకృత లక్ష్మీ స్తోత్రం -

ఫలశ్రుతి: ఏడుకొండల మీద అదృశ్యరూపంలో శ్రీమహాలక్ష్మి ఎప్పుడూ ఉంటుంది. క్షీరసాగరమథనం చేసే ముందు ఇంద్రుడు సకల దేవతలతో కలసి లక్ష్మీదేవిని ప్రార్థిస్తూ చేసిన అపూర్వ స్తోత్రం. ఈ మహాస్తోత్రాన్ని భక్తిశ్రద్ధలతో చదివినవారెప్పుడూ దారిద్ర్యం పొందరు. కష్టాలలో ఉన్నప్పుడు చదివితే కష్టం వెంటనే తొలగుతుంది. నిత్యం చదివేవారికి భవిష్యత్తులో కష్టములే రావు. అన్నిరకాలుగా మహాశుభములు కలిగించే దివ్యస్తోత్రమిది. తీర్థయాత్రలలో చదివితే ఏ విధమైన విఘ్నములు ఉండవు.

దేవా ఊచుః
నమశ్శ్రియై లోకధాత్ర్యై బ్రహ్మమాత్రే నమో నమః ।
నమస్తే పద్మనేత్రాయై పద్మముఖ్యై నమో నమః ।1।

ప్రసన్నముఖ పద్మాయై పద్మకాంత్యై నమో నమః ।
నమో బిల్వవనస్థాయై విష్ణుపత్న్యై నమో నమః ।2।

విచిత్రక్షేమ ధారిణ్యై పృథుశ్రోణ్యై నమో నమః ।
పక్వబిల్వ ఫలాపేన తుంగస్తన్యై నమో నమః ।3।

సురక్త పద్మ పత్రాభ కరపాదతలే శుభే ।
సురత్నాంగద కేయూర కీనూపురశోభితే ।4।

యక్ష కర్దమ తం లిప్త సర్వాంగే కటకోజ్జ్వలే ।
మాంగల్యాభరణైః చిత్రైః ముక్తాహారైః విభూషితే ।5।

తాటంకైః అవతంసైశ్చ శోభమాన ముఖాంబుజే ।
పద్మహస్తే నమస్తుభ్యం ప్రసీద హరివల్లభే ।6।

ఋగ్యజుస్సామరూపాయై విద్యాయై తే నమోనమః ।
ప్రసీదస్మాన్ కృపాదృష్టి పాతైః ఆలోకయ అబ్ధిజే ।
యేదృష్టిః తే త్వయా బ్రహ్మరుద్ర ఇంద్రత్వం సమాప్నుయుః ।7।


శ్రీ శృంగేరి శంకరమఠం
శ్రీ శారదా పరమేశ్వరి దేవస్థానం
సంపత్‌నగర్, గుంటూరు. ఫోన్ : 0863-2356444, 8977585444